నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

సోమవారం 20 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 20, 2023 | PEDDAPALLI | పేజీలు : 12 PAGES

## కాంగ్రెస్‌వి బూటకపు గ్యారెంటీలు



ధర్మారం : రచ్చపల్లిలో మహిళలకు అభివాదం చేస్తున్న ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

12లో..

- యాభై ఏండ్లు కాంగ్రెస్‌కు అధికారమిస్తే చేసిందేమీలేదు
- టూరిస్టుల్లా వచ్చి పచ్చి అబద్ధాలు చెబుతున్నరు
- సీఎం కేసీఆర్ పాలనలోనే అన్నివర్గాలకు మేలు
- సబ్బండ జనుల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో
- ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేరుస్తాం
- ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- ధర్మారం మండలంలో ముమ్మర ప్రచారం

## అభివృద్ధి చేసిన.. ఆశీర్వదించండి

సీఎం కేసీఆర్ సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన. గ్రామాలు, మండలాలకు వెళ్లే దారులన్నింటినీ డబుల్ రోడ్లుగా తీర్చిదిద్దిన. ఎల్లమ్మ గుండమ్మ చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మార్చిన. దీంతో పెద్దపల్లి పట్టణంలో భూగర్భ జలాలు పెరిగినయి. మినీ ట్యాంక్ బండ్‌లో బోటింగ్ సౌకర్యం కల్పించి పర్యాటకంగా అభివృద్ధి చేసిన. తాగునీటి తిప్పలు తీర్చిన. పట్టణంలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు వేయించిన. రెండు సార్లు ప్రేమతో నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదించిన్రు. ఈ సారి కూడా దీవించండి. జిల్లా కేంద్రంగా ఉన్న పెద్దపల్లి నియోజకవర్గాన్ని మరింత మోడల్‌గా తీర్చిదిద్దుత.

**- పెద్దపల్లి రోడ్‌షోలో బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి**



పెద్దపల్లి రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత, అభివాదం చేస్తున్న దాసరి మనోహర్‌రెడ్డి

3లో

## దాసరి గెలుపు ఖాయం

- పెద్దపల్లిలో మెజార్టీ కోసమే ప్రచారం
- మనోహర్‌రెడ్డి విజ్ఞప్తి మేరకే పెద్దపల్లి జిల్లా
- కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మద్దు
- రోడ్‌షోలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



మహిళలతో కరచాలనం చేస్తున్న రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్

## కాంగ్రెస్ గెలిస్తే కల్లోలమే

- బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పాలన
- నా హయాంలోనే నియోజకవర్గం అభివృద్ధి
- రామగుండం అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్
- 27వ డివిజన్‌లో ప్రజా ఆశీర్వాదయాత్ర

..12లో



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ప్రజా ఆశీర్వాద సభకు పెద్దసంఖ్యలో తరలివచ్చిన మహిళలు

## మధన్నను గెలిపిస్తేనే
# మంథని అభివృద్ధి

*నాటి, నేటి పాలనను చూడండి.. ఆలోచించండి.. ఓటు వేయండి*

**బుల్లెట్ లాంటి వ్యక్తిని ఆశీర్వదించండి ● 70 వేల ఓట్ల మెజార్టీ కట్టబెట్టండి ● సీఎం కేసీఆర్ వెయ్యికోట్లు ఇస్తడు ఈ నిధులతో అభివృద్ధికి బాటలు వేసుకోండి ● సింగరేణి నష్టాలకు కాంగ్రెస్సే కారణం బీఆర్ఎస్ పాలనలోనే కార్మికులకు న్యాయం ● సాయం చేయని శ్రీధర్‌బాబును సాగనంపండి ● ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ● రామగిరి, కాటారం ప్రజా ఆశీర్వాద సభలు సక్సెస్**

10లో..

'మంచి మనసున్న మధన్నను 70 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించండి. సీఎం కేసీఆర్ ఇచ్చే రూ. వెయ్యికోట్లతో అభివృద్ధికి బాటలు వేసుకోండి' అంటూ మంథని నియోజకవర్గ ప్రజలకు నిజామాబాద్ ఎమ్మెల్సీ, భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌కు మద్దతుగా ఆదివారం ఆమె రామగిరి, కాటారంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలకు హాజరై ప్రసంగించారు. ఉద్యమ సమయంలో ఈ గడ్డపై అడుగు పెట్టిన తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు ఇక్కడికి రావడం ఆనందంగా ఉన్నదన్నారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఐదేండ్లలో ఈ ప్రాంత అభివృద్ధిని విస్మరించారని మండిపడ్డారు. కనీసం ఆపదలో ఉన్నవారికి పైసా సాయం చేయలేదని, అలాంటి వ్యక్తికి ఓటుతో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. బుల్లెట్ లాంటి వ్యక్తి మధన్నను దీవించి అసెంబ్లీకి పంపించాలని విజ్ఞప్తి చేశారు.

**- పెద్దపల్లి, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ)**

### మీ బిడ్డగా అడుగుతున్న.. నన్ను దీవించండి

నేను ఇక్కడే పుట్టిన. ఇక్కడే పెరిగిన. గెలిచినా.. ఓడినా ప్రజల మధ్యనే ఉన్న. ప్రజల సమస్యలు పరిష్కరించిన. పెద్దమొత్తంలో నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేపట్టిన. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు నిలిపిన. కానీ కొందరు నాపై దుర్మార్గపు ప్రచారానికి ఒడిగట్టి ప్రజలకు దూరం చేసిన్రు. అందుకు ఎంతగానో బాధపడ్డ. ఇప్పుడు మీ ముందుకు వచ్చిన. మీ బిడ్డగా అడుగుతున్న. మరోసారి దీవించిండి. ఈ ఎన్నికల్లో గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపుత.

**- ప్రజా ఆశీర్వాద సభలో మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్**



తిమ్మాపూర్: ఎల్ఎండీలోని శ్రీచైతన్య కళాశాల ఆవరణలో సిద్ధమైన సభా వేదిక

## నేడు మరోసారి కేసీఆర్ రాక

.. 2లో

- ఎల్ఎండీ కాలనీలో మానకొండూర్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరుకానున్న అధినేత
- శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో సభ
- ఏర్పాట్లను పర్యవేక్షించిన బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

